అంకాపూర్‌లో 14,15న కబడ్డీ పోటీలు

కంఠేశ్వర్, జనవరి 11 : సంక్రాంతి పండుగ సందర్భంగా అంకాపూర్‌లో వీడీసీ ఆధ్వర్యంలో ఈనెల 14,15వ తేదీల్లో సీనియర్ ఇన్విటేషన్ కబడ్డీ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 10 వేలు, రెండో బహుమతిగా రూ. 5 వేలతోపాటు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తామని, పోటీలో పాల్గొనే జట్లు ఈనెల 13న సాయంత్రంలోగా పేర్లు నమోదు చేయించుకోవాలని, 14న మధ్యాహ్నం ఒంటి గంటకు రిపోర్టు చేయాలని తెలిపారు. జట్లు డ్రెస్‌కోడ్ తప్పక పాటించాలని, మరిన్ని వివరాలకు 9912214013, 9618088086 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

13న ముగ్గుల పోటీలు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంస్కారభారతి ప్రతినిధులు

సుభాష్‌నగర్, జనవరి 11 : సంస్కారభారతి ఇందూరుశాఖ ఆధ్వర్యంలో ఈనెల 13న నగరంలోని హరిచరణ్ మార్వాడీ విద్యాలయంలో జిల్లాస్థాయి ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు గంట్యాల ప్రసాద్, కార్యదర్శి చామకూర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హరిచరణ్ మార్వాడీ పాఠశాల ఆవరణలో శనివారం ముగ్గుల పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. 18 ఏండ్ల పైబడిన మహిళలందరూ పోటీలో పాల్గొనవచ్చని, గెలుపొందిన వారికి నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చంద్రకళ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

వడ్డె ఓబన్న జయంతిలో పాల్గొన్న అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు

కంఠేశ్వర్, జనవరి 11 : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం అధికారికంగా నిర్వహించారు. అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్యసాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యలవాడ నర్సింహారెడ్డి జరిపి సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖాధికారి స్రవంతి, ఆయా సంఘాల ప్రతినిధులు దండి వెంకట్, పి.వెంకటేశ్, నగేశ్, శంకర్, ఆంజనేయులు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బడాపహాడ్ ఉర్సు ప్రారంభం

మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు

రుద్రూర్, జనవరి 11 : మండలంలోని బడాపహాడ్ ఉర్సు శనివారం ప్రారంభమైంది. జలాల్‌పూర్‌లోని ఓ ఇంటి నుంచి సంధాల్‌ను హజ్రత్ సయ్యద్ షాదుల్లా హుస్సేన్ బాబాకు సమర్పించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనగసాగనున్నట్లు మతపెద్దలు తెలిపారు. ఉత్సవాల్లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని, పూజలు చేశారు. సమక్షంలో ప్రారంభించారు. జలాల్‌పూర్ నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో పలువురు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పూలు, చాదర్ వేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఉర్సులో పాల్గొన్న భక్తులు

పశువుల పాక దగ్ధం

- గుర్తుతెలియని వ్యక్తి నిప్పు పెట్టాడని బాధితుడి ఆరోపణ
- 15 పశువులకు గాయాలు

పూర్తిగా దగ్ధమైన పశువుల పాక

కోటగిరి, జనవరి 11 : పశువుల పాకకు నిప్పంటుకొని పశువులకు గాయాలైన ఘటన కోటగిరి మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. బాధితుడు హైమద్ తెలిపిన వివరాల ప్రకారం.. కోటగిరికి చెందిన హైమద్‌కు స్థానిక వినాయక్‌నగర్ కాలనీలో పశువుల పాక ఉన్నది. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పశువుల పాకకు నిప్పంటించినట్లు బాధిత రైతు ఆరోపించాడు. పశువుల పాకలో మంటలు చెలరేగగా 15 పశువులకు గాయాలు కాగా అందులో ఐదింటికి తీవ్రగాయాలయ్యాయి. పశువైద్యుడు సురేశ్ కుమార్ పశువైద్య సహాయకుడు సుధీర్‌తో కలిసి పశువుల పాక వద్దకు చేరుకొని చికిత్స అందించారు. నిప్పుపెట్టిన వ్యక్తిని పట్టుకొని, తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

పీడీఎస్ బియ్యంతో పట్టుబడిన ఆటో

పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఆటో సీజ్

వినాయక్‌నగర్, జనవరి 11 : పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటో రిక్షాను శనివారం పోలీసులు సీజ్ చేశారు. నగరంలోని గౌతంనగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ బాలరాజు తన ఆటో రిక్షాలో సుమారు 9 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా బోధన్ బస్టాండ్ ఏరియాలో వన్‌టౌన్ పోలీసులు పట్టుకొని, స్టేషన్‌కు తరలించారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వినాయక్‌నగర్, జనవరి 11 : నగరంలోని గోడౌన్ రోడ్డులో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. గూడ్స్ వాహనాల్లో ప్యాసింజర్లను ఎక్కించుకోద్దని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడుపవద్దని, నంబర్ ప్లేట్ సరిగ్గా ఉండాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కేసులు నమోదు చేయడంతోపాటు, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ ప్రసాద్

జిల్లాప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- ఇన్‌చార్జి సీపీ కమిషనర్ సింధూశర్మ

వినాయక్‌నగర్, జనవరి 11 : జిల్లా ప్రజలకు ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా మూడు రోజులపాటు భోగి, సంక్రాంతి, కనుమ జరుపుకోవాలని సూచించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పొతంగల్/ వర్ని (రుద్రూర్), జనవరి 11 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హన్మంతు, ఇన్‌చార్జి తహసీల్దార్ సురేందర్ నాయక్, మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్, మండల అధ్యక్షుడు పుపాల శంకర్, చాంద్ పాషా, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్ని మండలకేంద్రంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి కొలతలు పరిశీలించారు. కార్యక్రమంలో వర్ని ఏఎంసీ చైర్మన్ సురేశ్‌బాబా, రుద్రూర్ మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..

జక్రాన్‌పల్లి, జనవరి 11 : మండలకేంద్రానికి చెందిన 8 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా.. స్థానిక నాయకులు లబ్ధిదారులకు చెక్కులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రూరల్ యవజన విభాగం ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్, నాయకులు లక్ష్మణ్, అక్బర్ పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు ..

మోస్రా(చందూర్), జనవరి 11 : మోస్రా మండలంలోని చింతకుంట వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు శనివారం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చురుగ్గా వాడి బ్రిడ్జి నిర్మాణ పనులు



కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులు

ధర్పల్లి, జనవరి 11 : మండలంలోని వాడి గ్రామ పరిధిలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. బ్రిడ్జిపై ఉన్న పాతబ్రిడ్జి కొంతకాలం క్రితం పూర్తిగా ధ్వంసం కావడంతో ఈ విషయాన్ని స్థానికులు అప్పటి రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన నిధులు మంజూరు చేయించారు. దీంతో పనులు గత సంవత్సరమే ప్రారంభమై పూర్తి దశకు చేరుకున్నాయి. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయితే వాడి-హోన్నాజీపేట్ గ్రామాల ప్రజల ఇబ్బందులు దూరం కానున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తుది దశకు టీయూ సైన్స్ కళాశాల భవన నిర్మాణ పనులు



నిర్మాణంలో ఉన్న టీయూ సైన్స్ కళాశాల భవనం

డిచ్‌పల్లి, జనవరి 11 : మండల కేంద్రంలోని తెలంగాణ యూనివర్సిటీలో రూ.18 కోట్ల వ్యయంతో చేపడుతున్న సైన్స్ కాలేజీ భవన నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. మొదట రూసా నిధులు రూ.12 కోట్లతో భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన వర్సిటీ ఉన్నతాధికారులు.. మరో రూ.6 కోట్ల నిధులను మంజూరు చేశారు. దీంతో మొత్తం రూ.18 కోట్లతో భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పనులు తుది దశకు చేరుకున్నాయని వర్సిటీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం భవనానికి రంగులు వేస్తున్నారు. నెలరోజుల్లో పనులన్నీ పూర్తి చేసి కాలేజ్ భవనాన్ని ప్రారంభిస్తామని వర్సిటీ అధికారులు చెబుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్, జనవరి 11: కమ్మర్‌పల్లిలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యాలయం వద్ద శనివారం అందజేశారు. కమ్మర్‌పల్లికి చెందిన వెల్మల గంగాధర్, దుంపల నర్సయ్య, తిరుపతి, ప్రసాద్ రావు, గౌతమి చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్, మైనార్టీ మండలాధ్యక్షుడు నవాబ్ పాషా, సంత రాజేశ్వర్, మల్కాయి గంగారాం, పార్శపు చిన్నబాపయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పేకాటరాయుళ్ల అరెస్ట్

మోర్తాడ్, జనవరి 11: మండలంలోని ధర్మోరా, గాండ్లపేట్ శివారులో శనివారం పేకాడుతున్న రెండు గ్రూపులను పట్టుకున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ధర్మోరా శివారులో ఎనిమిది మందిని పట్టుకొని వారి నుంచి రూ.5,930, గాండ్లపేట్ శివారులో ఐదుగురి నుంచి రూ.77,800 స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

మైక్‌సెట్ వితరణ

వేల్పూర్, జనవరి 11: మండల కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయానికి కుమ్మరి రాజారపుల సుంబాయి కుటుంబీకులు శనివారం మైక్ సెట్‌ను వితరణ చేశారు. సుంబాయి జ్ఞాకపార్థం మైక్‌సెట్‌ను అందజేసినట్లు ఆమె కుమారులు తెలిపారు.

ఇసుక తరలిస్తున్న వాహనాల సీజ్

రెంజల్, జనవరి 11: మండలం మీదుగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై సాయన్న శనివారం తెలిపారు. కందకుర్తి గోదావరి నది మొగుల్‌పూర్ వైపు నుంచి బోర్గాం, బోధన్ మండలం కొప్పర్గా మీదుగా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్‌ను సాటాపూర్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలించామని పేర్కొన్నారు.

బస్టాండ్‌లో రద్దీ

ఆర్మూర్‌టౌన్, జనవరి11: పండుగ సందర్భంగా ప్రజలు సొంతూళ్లకు ప్రయాణమవుతున్నారు. దీంతో ఆర్మూర్ కొత్త బస్టాండ్‌లో శనివారం ప్రయాణికుల రద్దీ నెలకొన్నది. శని, ఆదివారాలతోపాటు ప్రభుత్వం సోమవారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. దీంతో అందరూ స్వగ్రామాలకు బయల్దేరి వెళ్తున్నారు. బస్సుల్లో రద్దీ ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

ఆందోళన చేస్తున్న కేసీఆర్ కాలనీవాసులు

బాల్కొండ, జనవరి 11: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీవాసులు శనివారం ఆందోళన చేపట్టారు. కాలనీలో డ్రైనేజీల్లో మురికి పేరుకుపోయిందని, చెత్తా చెదారం పెరిగిందని తెలిపారు. సెప్టిక్ ట్యాంకుల నుంచి నీరు బయటికి వెళ్లడం లేదని, దీంతో దుర్వాసన వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఎస్సారెస్పీ నుంచి

కొనసాగుతున్న నీటివిడుదల

మోర్తాడ్, జనవరి 11: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి పలు కాలువలకు యాసంగి పంటల సాగుకోసం నీటి విడుదల కొనసాగుతున్నది. శనివారం కాకతీయకాలువకు 1,437 క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 250, అలీసాగర్‌ఎత్తిపోతలకు 397, గుత్ప ఎత్తిపోతలకు 270, సరస్వతీ కాలువకు 700, వదర కాలువకు ఐదు వేలు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు (80.5టీఎంసీలు)కు ప్రస్తుతం 1086.60అడుగుల (65.135 టీఎంసీల) నీటి నిల్వ ఉన్నదని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

ప్లాట్లు చేసేందుకు భూమి చదును

నందిపేట్, జనవరి 11: మండలంలోని వన్నెల్(కే) గ్రామంలోని నివాస గృహాలను ఆనుకుని అసైన్డ్ భూముల్లో వెంచర్ ఏర్పాటు చేసేందుకు భూమి చదును చేశారు. అంతేగాకుండా అందులో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ వెంచర్ ఏర్పాటుపై గ్రామస్తులు రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శని, ఆదివారంతోపాటు వరుసగా సంక్రాంతి పండుగ సెలువులు రావడంతో ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు హడావిడిగా నిర్మాణాలు చేపట్టారు. 15 రోజుల క్రితమే గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు తూతూ మంత్రంగా విచారణ చేపట్టి చర్యలేమి తీసుకోకపోవడంతో అక్రమార్కులు మరోమారు ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. చదును చేసిన భూమిలో గుంతలు తవ్వి పునాది తీశారు. అధికారులు వెంటనే అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయించి అసైన్డ్ భూమిలో ప్లాట్లు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వన్నెల్(కే)లోని అసైన్డ్ భూమిలో చేపట్టిన నిర్మాణం

పనులు నిలిపి వేయిస్తున్నాం..

అసైన్డ్ భూమిలో నిర్మాణాలు చేపట్టిన విషయం ఇప్పుడే తెలిసింది. భూమి చదును చేసింది వాస్తవమేనని రెవెన్యూ అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లడం జరిగింది. నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా ప్లాట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు.

- అఖిలేష్, పంచాయతీ కార్యదర్శి

శావులం సాయన్నకు నివాళి

నివాళులర్పిస్తున్న నాయకులు

నందిపేట్/ రెంజల్, జనవరి 11: ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు శావులం సాయన్న వర్ధంతిని నందిపేట్, రెంజల్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందిపేట్‌లో గంగాధర్, రాజలింగం, అనంత్‌రావు, గంగన్న, నల్లన్న పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని బోర్గాం గ్రామంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ కమిటీ ఆధ్వర్యంలో శావులం సాయిలు వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాగన్న, ఒడ్డెన్న, నసీర్, పెద్దులు, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

బైకు ఢీకొని వృద్ధురాలు దుర్మరణం

నవీపేట, జనవరి 11: మండలంలోని జన్నేపల్లి గ్రామ ప్రధాన రోడ్డుపై శుక్రవారం బైక్ ఢీకొని ఓ వృద్ధురాలు దుర్మరణం చెందిందని ఎస్సై వినయ్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ కరీమా బేగం (66) పని నిమిత్తం బయటికి వెళ్లి.. నడుచుకుంటూ తిరిగి వస్తున్నది. ఈ క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన బైక్ ఆమెను ఢీకొన్నది. తీవ్ర గాయాలైన ఆమెను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి శనివారం మృతిచెందింది. మృతురాలి మనుమరాలు నిఖత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబీకులకు అప్పగింత

వృద్ధురాలిని అప్పగిస్తున్న పోలీసులు

మాక్లూర్, జనవరి 11: మండలంలోని బోంకన్‌పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ఒంటరిగా తిరుగుతున్న వృద్ధురాలిని గమనించిన గ్రామస్తులు మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించారు. గ్రామానికి చేరుకున్న హెడ్‌కానిస్టేబుల్ అజ్మల్, కానిస్టేబుల్ విజయ్‌బాబు, గ్రామస్తుల సమక్షంలో వృద్ధురాలి వివరాలు సేకరించారు. నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన రాజేశ్వరి మతిస్థిమితంగా లేకపోవడంతో తప్పిపోయినట్లు గుర్తించారు. పోలీసు వాహనంలో తీసుకెళ్లి, పంచాయతీ కారోబార్ గంగాధర్ సమక్షంలో ఆమెను బంధువులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులకు వెల్మల్ గ్రామస్తులు, ఆమె కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

కేబుల్ వైర్ల చోరీ

నవీపేట, జనవరి 11: మండల కేంద్రంలోని దాస్ గెస్టు ఆవరణలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని బాధితుడు భవంతి వాస్ శనివారం తెలిపాడు. గెస్టు ఆవరణలో బోరు మోటర్‌కు సంబంధించిన రెండు కేబుళ్లతో పాటు పైపులను దొంగిలించుకుపోయారని శనివారం స్థానిక విలేకరులతో తెలిపాడు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నాడు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Branch-I, Dist. Nizamabad agreed to accord Loan to **Samala Ramesh Kumar Reddy S/o. Samala Gopal,** Aged 38 Yrs, Occ: Business, R/o. H.No. 6-15-197, Pavan Nagar, Dubba, Nizamabad (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan my Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Existing Open Place, bearing Part of Municipal No.6-15-215, situated in ward No.6, Block No.15, at Pavan Nagar, Dubba, Nizamabad admeasuring **209.72 Sq. Yds** or **175.34 Sq.Mtrs** within the Municipal Corporation limits of Nizamabad, Regn. Sub Dist and Dist. Regn. Nizamabad.

Bounded as below: North: House of B.Mallamma, **South:** 20'-0" wide Road **East:** Remaining Part of Same Mpl.No. 6-15-215 of Ramesh Reddy, **West:** House of N.Narayana

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad, Cell: 9848094409

హామీలను అమలుచేయాలి

ఆర్మూర్‌టౌన్, జనవరి 11: కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. అన్నదాతలకు ఎకరానికి రూ.15వేల రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా అమలు చేయాలని కోరారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐపీకేఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఎడపల్లి, జనవరి 11 : ఎడపల్లి ఐకేపీ కార్యాలయ ఆవరణలో జడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ రజితాయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలతోపాటు పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. నాయకులు ఎల్లయ్య యాదవ్, కరటూరి సత్యనారాయణ, ఈరటి లింగం, బంజ కామప్ప, జనగం మోహన్ రెడ్డి, నవీన్, రత్నాకర్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జహీర్ తదితరలు పాల్గొన్నారు.

అంబేద్కర్ సమతా సైనిక్ దళ్ శిక్షణ ప్రారంభం

మాక్లూర్, జనవరి 11: మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో సమతా సైనిక్ దళ్ శిక్షణను అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు దొనకంటి లింగన్న శనివారం ప్రారంభించారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో అంబేద్కరిజం, సమతా సైనిక్ దళ్ ఆశయాలు, విధి విధానాలపై అంబేద్కర్ సంఘ సభ్యులు, యువకులకు వక్తలు వివరిస్తారని లింగన్న తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు జనార్దన్, ప్రభాకర్, గోదావరిఖని సంఘ కృష్ణ, దళిత నాయకుడు బంగారు సాయిలు, దళిత సంఘం మండల అధ్యక్షుడు తెడ్డు శేఖర్, వీడీసీ అధ్యక్షుడు డీసీ గంగాధర్, గౌరవ అధ్యక్షుడు బండారి రాములు, భైపతి రవి, భైపతి రుత్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషనల్ టూర్‌కు తరలిన ఉపాధ్యాయులు

టూర్‌కు వెళ్తున్న ఉపాధ్యాయులు

శక్కర్‌నగర్, జనవరి 11: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) కాంప్లెక్స్ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు శనివారం ఎడ్యుకేషనల్ టూర్‌కు తరలివెళ్లారు. వరంగల్‌లోని కాకతీయుల కోట, వేయి స్థంభాల గుడి, పాకాల చెరువు, రామప్ప గుడి, లక్నవరం చెరువును సందర్శించారు. టూర్‌కు తరలిన వారిలో కాంప్లెక్స్ కార్యదర్శి నెమలి సంజీవ్‌కుమార్‌తో పాటు పాటల శ్రీనివాస్, శ్రీలక్ష్మి, బాలాజీ, అబ్బయ్య, రాజన్న, కిశోర్, స్వరూప రాణి, పద్మజ్యోతి, శ్యామల, లీల ఉన్నారు.

మురికి కాలువను శుభ్రం చేయరా..?

మోర్తాడ్, జనవరి 11: కమ్మర్‌పల్లిలోని పద్మశాలీవాడలో ఉన్న డ్రైనేజీని ఏండ్లుగా శుభ్రం చేయకపోవడంతో కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో మురికి పేరుకుపోయి దుర్వాసన వస్తున్నా, దోమల బెడద పెరిగినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామ పంచాయతీలో పలుమార్లు విన్నవించినా చర్యలు తీసుకోవడం లేదన్నారు.